www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 118 | హైదరాబాద్ | గురువారం | 17-07-2025 | పేజీలు: 04 | వెల 2/-

## కేటీఆర్, హరీశ్ రావుకు చలి జ్వరం వస్తోంది



**హైదరాబాద్ జూలై 16 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులపై తీవ్ర వ్యాఖ్యలు చేసారు. గోదావరి మరియు కృష్ణా నదుల జలాలపై ఢిల్లీలో జరిగిన చర్చలపై బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావులు ఉలికిపాటుకు గురవుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాల మధ్య స్నేహ పూర్వక చర్చలు జరిగితే మీకేందుకు జలి జ్వరం వస్తోందని మండిపడ్డారు.

బనకచర్ల ఎజెండాలో లేకపోవడంతో తెలంగాణ సెంటిమెంట్ ను రంగరించలేక కుమిలిపోతున్నారా అంటూ ఎద్దేవా చేసారు. మీలాగా రాయలసీమకు వెళ్లి చేపలు పులుసు తిని గోదావరి జలాలు రాసిస్తామని భ్రమపడ్డట్టు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. జగన్ ను ప్రగతి భవన్ కు పిలిచి కృష్ణా జలాలను తాంబూలంలో పెట్టి ఇచ్చినట్లు మేం చేస్తామని అనుకుంటున్నారని విమర్శించారు.

కమీషన్ల కోసం కాళేశ్వరాన్ని ఏటీఎంగా చేసుకుని కూలేశ్వరం మార్చింది మీరేనని, గోదావరి, కృష్ణా నీటిలో చుక్క నీరు తగ్గినా తగ్గేది లేదని స్వయంగా మా ముఖ్యమంత్రి చెబుతుంటే మీరెందుకు ఖంగారు పడుతున్నారని అన్నారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీ చాలని సంతకం పెట్టి తెలంగాణకు మరణశాసనం రాసింది కేసీఆర్ అని, రైతుల నోట్లో మట్టికొట్టింది మీరు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.

## ఇష్టం వచ్చినట్టు యాంటీబయోటిక్ మందులు వాడితే జరిగేది ఇదే!

యాంటీబయోటిక్ నిరోధకతపై అలర్ట్
గతంలో సులువుగా నయం అయ్యే వ్యాధులు ఇప్పుడు ప్రమాదకరం
ప్రపంచం అంతటా వేగంగా విస్తరిస్తున్న వైనం



## జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

31 జెడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నట్లు వెల్లడి

5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని వెల్లడి

12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులను గుర్తించినట్లు వెల్లడి




## ఆ విషయం చర్చకు రాలేదు

బనకచర్ల ప్రాజెక్టు కడతామనే ప్రతిపాదన రాలేదన్న తెలంగాణ ముఖ్యమంత్రి
అలాంటప్పుడు ఆపాలనే చర్చ కూడా ఉండదని వ్యాఖ్య
కేంద్రం కేవలం నిర్వాహక పాత్ర పోషించిందన్న రేవంత్ రెడ్డి



# నిధులు రాహుల్ కు.. నీళ్లు చంద్రబాబుకు..



బనకచర్లపై రేవంత్ అబద్ధం
గురువు కోసం రేవంత్ దాసోహం
ట్విట్టర్ వేదికగా ట్వీట్

**హైదారాబాద్ , జూలై16( సిద్దిపేట పవర్)**


ఢిల్లీలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీపై మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి ముసుగు వీడింది. నేటితే అసలు గుట్టు బయట పడింది. తెలంగాణ నిధులను రాహుల్ గాంధీకి, నీళ్లను చంద్రబాబు నాయుడికి ఇవ్వడానికి రేవంత్ రెడీ అయ్యారంటూ మండిపడ్డారు కేటీఆర్. ఈ రోజు జరిగిన మీటింగ్ లో అసలు బనకచర్ల ప్రస్తావన రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసలు ఏపీ మొదటి ప్రతిపాదనే బనకచర్ల ప్రాజెక్ట్. కానీ రేవంత్ మీడియా ముందు అబద్ధం చెప్పాడు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడు. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమే రేవంత్ రెడ్డి ఇవన్నీ చేస్తున్నాడు అంటూ మండిపడ్డారు.

ఈ రోజుతో అసలు కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో తేలిపోయింది. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి తెలంగాణ విధ్వంసం కావలసిందేనా.. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు. ఇక రేవంత్ రెడ్డికి జై తెలంగాణ అనాల్సిన బాధ ఉండదేమో అంటూ రాసుకొచ్చారు మాజీ మంత్రి కేటీఆర్. వాటా కంటే ఎక్కువ నీరు ఇస్తే మరో పోరాటం చేస్తామన్నారు కేటీఆర్.

...మిగితా2లో

## ఆదాయం ఉన్న చోటే విలువల సవరణ

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన
జీహెచ్ఎంసీ, శివారు ప్రాంతాల్లో మాత్రమే భూముల విలువల పెంపు
రాష్ట్ర ప్రజలందరిపై భారం పడకుండా జాగ్రత్త
38 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి మాత్రమే సవరణ ప్రతిపాదనలు
త్వరలో మంత్రి పొంగులేటి సమీక్ష..సీఎం ఆమోదించిన వెంటనే అమల్లోకి..
గ్రామీణ ప్రాంతాల్లో అమలు ప్రస్తుతానికి వాయిదా



**హైదారాబాద్ , జూలై16( సిద్దిపేట పవర్)**

ప్రస్తుతానికి రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తుల విలువల సవరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రిజిస్ట్రేషన్ల ద్వారా ఎక్కువ ఆదాయం వస్తున్న జీహెచ్ఎంసీ, శివారు ప్రాంతాల్లో మాత్రమే భూముల విలువలను పెంచాలని, తద్వారా అటు ఆదాయం పెరగడమే కాకుండా, రాష్ట్ర ప్రజలందరిపై భారం పడకుండా ఉంటుందని భావిస్తోంది. ఈ మేరకు ప్రతి ఏటా రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరుగుతూ రెవెన్యూ ఎక్కువగా వచ్చే రాష్ట్రంలోని 38 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి మాత్రమే ప్రభుత్వం విలువల సవరణ ప్రతిపాదనలు తెప్పిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో సవరణను ప్రస్తుతానికి

...మిగితా2లో

ముగిసిన తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ..
జలవివాదంపై కీలక నిర్ణయాలు..

తెలుగు రాష్ట్రాల జలవివాదాలపై ముగిసిన సమావేశం..
జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి భేటీ..
హాజరైన తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి..
కీలక నిర్ణయాలు తీసుకున్న సమావేశం..



## 'దేవా'.. నీళ్లు రావా..

దేవాదుల నీటి పంపింగ్‌లో ప్రభుత్వం నిర్లక్ష్యం

వట్టిపోతున్న చెరువులు, కుంటలు, చెక్‌డ్యాములు
జనగామ జిల్లాలో ఇప్పటికీ 31శాతమే సాగులోకి!
నీళ్లలేక ఎండుతున్న పంటలు.. రైతుల ఆందోళన
7.15 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పతనం
రైతాంగానికి మళ్లీ మొదలైన సాగునీటి కష్టాలు




## తెలుగు రాష్ట్రాలపై 'కరువు' మేఘం

బ్రేక్ మాన్ సూన్ తరహా వాతావరణం

ఇప్పటికే 10 శాతం లోటు వర్షపాతం

**హైదారాబాద్ , జూలై16( సిద్దిపేట పవర్)**

తెలుగు రాష్ట్రాలపై 'కరువు' మేఘం కమ్మేస్తోంది. బ్రేక్ మాన్ సూన్ తరహా వాతావరణం కలవరపాటుకు గురిచేస్తోంది. సీజన్లో అత్యంత కీలకమైన జూలై తీవ్ర నిరాశపరిచింది. ఇప్పటికే 10 శాతం వర్షపాతం లోటు నమోదవ్వగా.. వచ్చే వారం పది రోజులు చాలా కీలకమని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈలోగా వర్షాలు కురిసి సాధారణ స్థితికి రాకపోతే పంటలు దెబ్బతినే అవకాశాలు బాగా పెరుగుతాయి. ఈ ఏడాది 9 రోజులు ముందుగానే రుతుపవనాలు వచ్చినప్పటికీ రైతులకు అవసరం అయిన సమయంలో వానలు లేకుండా పోయాయి. అల్పపీడనాల ఫ్రీక్వెన్సీ తగ్గిపోవడం నైరుతిలో లోటు వర్షపాతానికి



...మిగితా2లో

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

- 31 జెడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నట్లు వెల్లడి
- 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని వెల్లడి
- 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులను గుర్తించినట్లు వెల్లడి

**హైదరాబాద్ జులై16(సిద్దిపేట పవర్):**

తెలంగాణ ప్రభుత్వం జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసింది. రాష్ట్రంలో 31 జెడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని పేర్కొంది. అదేవిధంగా, 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు తెలిపింది.

ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేసింది. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల కాలపరిమితి గత ఏడాది ప్రారంభంలో ముగిసింది

## ముగిసిన తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ.. జలవివాదంపై కీలక నిర్ణయాలు..

- తెలుగు రాష్ట్రాల జలవివాదాలపై ముగిసిన సమావేశం..
- జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి భేటీ..
- హాజరైన తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి..
- కీలక నిర్ణయాలు తీసుకున్న సమావేశం..

**హైదరాబాద్ జులై16(సిద్దిపేట పవర్):**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ రంగంలోకి దిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు..

ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు..

ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు ఏపీ మంత్రి రామా నాయుడు.. "బనకచర్ల" ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు..



## ఇష్టం వచ్చినట్టు యాంటీబయోటిక్ మందులు వాడితే జరిగేది ఇదే!

**యాంటీబయోటిక్ నిరోధకతపై అలర్ట్**
**గతంలో సులువుగా నయం అయ్యే వ్యాధులు ఇప్పుడు ప్రమాదకరం**
**ప్రపంచం అంతటా వేగంగా విస్తరిస్తున్న వైనం**

**హైదరాబాద్ జులై16(సిద్దిపేట పవర్):**

ఇది పాత సమస్యే అయినా, ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. దీన్ని యాంటీబయోటిక్ నిరోధకత అని పిలుస్తారు. గతంలో సులభంగా నయమయ్యే వ్యాధులు కూడా ఈ సమస్య వల్ల ఇప్పుడు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం, ఈ సమస్య ప్రపంచమంతటా వేగంగా పెరుగుతోంది.

**యాంటీబయోటిక్ నిరోధకత అంటే ఏమిటి?**

మనం జబ్బులు నయం చేయడానికి వాడే యాంటీబయోటిక్ మందులు బ్యాక్టీరియాపై పనిచేయకపోవడమే యాంటీబయోటిక్ నిరోధకత. కొన్ని రకాల బ్యాక్టీరియాలు మందులను ఎదిరించే శక్తిని పెంచుకుంటాయి. దీని వల్ల సాధారణ జబ్బులు కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా టైఫాయిడ్ వంటి వ్యాధులు కూడా మందులకు లొంగని మొండిఘటంలా మారిపోతాయి.

**ఈ సమస్య ఎందుకు వస్తోంది?**

**మందులను ఎక్కువగా వాడటం:** అవసరం లేనప్పుడు కూడా యాంటీబయోటిక్‌లను వాడటం.

**తప్పుగా వాడటం:** డాక్టర్ సలహా లేకుండా మందులు తీసుకోవడం.

**చికిత్స పూర్తి చేయకపోవడం:** మందుల కోర్సును అర్థాంతరంగా ఆపేయడం.

ఈ కారణాల వల్ల బ్యాక్టీరియా బలంగా మారి, మందులను ఎదిరించగలుగుతున్నాయి.

ఈ సమస్య ఎంత ప్రమాదకరం?

ఈ మొండి బ్యాక్టీరియాల వల్ల ఆసుపత్రుల్లో చికిత్సలు కష్టతరంగా మారుతున్నాయి. శస్త్ర చికిత్సలు, క్యాన్సర్ చికిత్సలు వంటివి కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) హెచ్చరిక ప్రకారం, ఈ సమస్య వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది మరణిస్తున్నారు. రాబోయే కొన్ని సంవత్సరాల్లో ఈ సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉంది.

**ఈ సమస్యను ఎలా అడ్డుకోవచ్చు?**

**డాక్టర్ సలహా తీసుకోవడం:** యాంటీబయోటిక్‌లను డాక్టర్ చెప్పినట్లే వాడాలి.

**పరిశుభ్రత పాటించడం:** చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఆహారం సరిగ్గా వండుకోవడం వంటివి ఇన్ఫెక్షన్‌లను తగ్గిస్తాయి.

**కొత్త మందుల కోసం పరిశోధన:** కొత్త రకాల యాంటీబయోటిక్‌లను తయారు చేయడానికి పరిశోధనలు చేయాలి.

**అవగాహన పెంచడం:** ప్రజలకు ఈ సమస్య గురించి తెలియజేయడం.

యాంటీబయోటిక్ నిరోధకత అనేది మనం దరినీ ప్రభావితం చేసే సమస్య. దీన్ని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలి. డాక్టర్లు, ప్రభుత్వాలు, పరిశోధకులు, సామాన్య ప్రజలు కలిసి పనిచేస్తేనే ఈ ప్రమాదాన్ని తగ్గించగలం.

# 'దేవా'.. నీళ్లు రావా..

- దేవాదుల నీటి పంపింగ్‌లో ప్రభుత్వం నిర్లక్ష్యం
- వట్టిపోతున్న చెరువులు, కుంటలు, చెక్‌డ్యాములు
- జనగామ జిల్లాలో ఇప్పటికీ 31శాతమే సాగులోకి!
- నీళ్లులేక ఎండుతున్న పంటలు.. రైతుల ఆందోళన
- 7.15 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పతనం
- రైతాంగానికి మళ్లీ మొదలైన సాగునీటి కష్టాలు

**హైదరాబాద్ జులై16(సిద్దిపేట పవర్):**

రెండేండ్ల క్రితం వరకు పచ్చటి పొలాలతో కళకళలాడిన జనగామ ప్రాంతం ఇప్పుడు కరువు కోరల్లో చిక్కుకున్నది. జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదు కాకపోవడంతో వానకాలం సాగు ప్రారంభమై నెలరోజులు దాటుతున్నా సగం విస్తీర్ణంలో కూడా పంటలు వేయలేదు. దీనికితోడు దేవాదుల ద్వారా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంల్లోకి సకాలంలో గోదావరి జలాలను విడుదల చేయకపోవడంతో ఈ ప్రాంతంలో సాగునీటి ఎద్దడి తీవ్రమైంది. బీఆర్ఎస్ హయాంలో ఎండాకాలంలోనూ నిండుకుండలా మత్తళ్లు దూకిన చెరువులు, కుంటల్లో ఇప్పుడు నీటి జాడలు లేవు. బోర్లు వేస్తే 80 అడుగుల లోతులోనే ఉబికి వచ్చే గంగమ్మ ఇప్పుడు ఏకంగా 7.15 మీటర్ల లోతుకు పడిపోయింది. వ్యవసాయ బోర్లు, బావుల ఆధారంగా పోసుకున్న వరి నారు మడులకు తడులు అందక నెర్రెలువారి పైరు వాలిపోతున్నది. దేవాదుల నీటిని అందించి పంటలను కాపాడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈసారి ముందస్తు వానలు పడతాయని, అధిక వర్షపాతం నమోదవుతుందన్న వాతావరణ శాఖ సూచనతో జిల్లా రైతాంగం రోహిణి, మృగశిర కార్తెల్లోనే పెద్ద ఎత్తున పత్తి విత్తనాలు నాటారు. అయితే, సకాలంలో వర్షాలు కురవకపోవడంతో అవి మొలకెత్తలేదు. దీంతో ఒక్కో రైతు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు నష్టపోయాడు. తర్వాత కురిసిన వర్షాలతో మరోసారి నాటిన విత్తనాలు మొలకెత్తినా, ప్రస్తుత వర్షాభావం కారణంగా ఎండిపోతున్నాయన్నాయి. భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోతున్న కారణంగా ప్రభుత్వం వెంటనే చెరువుల్లోకి దేవాదుల నీటిని వదిలి ఆదుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే జనగామ మండలంలోని శామీర్‌పేట, వడ్లకొండ గ్రామాల్లో రైతుల ధర్నాలు చేశారు. కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. గోదావరి జలాలను సముద్రంలోకి వదులుతున్న రాష్ట్ర ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టు ద్వారా లిఫ్టింగ్ చేసి జనగామ ప్రాంతంలోని 9 రిజర్వాయర్లు, 723 చెరువులు, కుంటలను పూర్తిస్థాయిలో నింపితే భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల్లో సమృద్ధిగా నీరు చేరి వ్యవసాయం ముందుకు సాగే పరిస్థితి ఉంటుంది.

**దేవాదుల నీటి పంపింగ్‌లో నిర్లక్ష్యం**

ధర్మసాగర్ నుంచి జనగామ నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్లకు నీటిని అందించే దేవాదుల పంపింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒత్తిడితో సీజన్ దాటిన నెల తర్వాత నామమాత్రంగా తపాస్‌పల్లికి పంపింగ్ చేసే ఒక్క మోటార్‌ను ఆన్ చేశారు. జనగామ, చేర్యాల, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతానికి మొత్తం నాలుగు పంపుల (అందులో రెండు పెద్దవి.. రెండు చిన్నవి) ద్వారా పంపింగ్ జరగాల్సి ఉన్నది. జిల్లాలో కరువు పరిస్థితులు కళ్లముందు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నా చెరువులు నింపాలన్న కనీస ప్రయత్నం ఉమ్మడి జిల్లా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేయకపోవడంతో సంబంధిత అధికారులు కూడా నీటి పంపింగ్ ప్రక్రియను గాలికి వదిలేశారు. రైతులు, రైతు సంఘాల ఆందోళనల నేపథ్యంలో ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి మరోసారి జోక్యం చేసుకొని రెండో పంపును ఆన్ చేసి రైతుల వరినారు మడులు ఎండిపోకుండా చూడాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆదివారం రెండో పంపు ఆన్ చేసిన కొద్దిసేపటికే ధర్మసాగర్ నుంచి గండిరామారం పంపింగ్ చేసే పైపులైన్ పగిలిపోయింది. దీంతో అటు తపాస్‌పల్లి, ఇటు గండిరామారం 7 క్యుమెక్స్‌ల రెండు లిఫ్ట్‌లకు సంబంధించి మొత్తం 14 క్యుమెక్స్ పంపుల ద్వారా జరిగే నీటి లిఫ్టింగ్ ఆగిపోయింది.



దేవాదుల పైపులైన్ల నిర్వహణకు నిధుల కొరత, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా చివరి వరకు నీటిని ఎత్తిపోయకుండానే మార్గమధ్యంలోనే పైపులైన్లు దెబ్బతింటున్నాయి.

వాటిని తిరిగి మరమ్మతు చేసి నీటి పంపింగ్‌ను పునరుద్ధరించేందుకు వారం, పదిరోజులు పడుతుంటే రిజర్వాయర్లకు నీళ్లు చేరడానికి మరో వారం, పది రోజులు.. అంటే ఒకసారి పైపులైన్లు దెబ్బతింటే పంపింగ్ జరిగేందుకు 20 నుంచి 30 రోజుల సమయం పడుతున్నది. ధర్మసాగర్ నుంచి రెండు పంపుల ద్వారా ఆర్ఎస్ ఘన్‌పూర్ సహా గండిరామారం రిజర్వాయర్‌కు నీటి పంపింగ్ జరుగుతున్నదని, రైతుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌తో గండిరామారానికి వచ్చే మరో పంపును ఆన్ చేయాల్సి ఉందని జిల్లా నీటిపారుదలశాఖ అధికారులు చెప్తున్నారు. వ్యవసాయశాఖ అంచనా వేసిన మేరకు జనగామ జిల్లాలో మొత్తం అన్ని రకాల పంటలు కలిపి 3,63,104 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా సగానికంటే తక్కువ అంటే సాధారణ విస్తీర్ణంలో 31.17 శాతం అంటే 1,15,166 ఎకరాల్లో మాత్రమే పంటలు వేశారు. జిల్లాలోని 12 మండలాల్లో 9 మండలాల్లో లోటు వర్షపాతం, రెండు మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది. వ్యవసాయశాఖ సాగు అంచనాలో జిల్లాలో సగం కూడా సాగులోకి రాకపోవడం వల్ల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆహార ధాన్యాల లోటు ఏర్పడే ప్రమాదం ఉన్నదని వ్యవసాయ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును బూచిగా చూపిస్తూ ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి నీటిని రిజర్వాయర్లకు లిఫ్ట్ చేయకుండా రాజకీయాలు చేస్తూ రైతాంగాన్ని నష్టపరుస్తున్నదని రైతు సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు.

**దేవాదుల పంపింగ్ వెంటనే చేపట్టండి: పల్లా**

దేవాదుల పంపులు, పైపులైన్ల నిర్వహణ లోపంతో ప్రభుత్వం, సంబంధిత అధికారుల చర్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోతుంటే ధర్మసాగర్ నుంచి జనగామ నియోజకవర్గ రైతాంగానికి సాగు నీరందించే తపాస్‌పల్లి, గండిరామారం 14 క్యుమెక్స్‌ల రెండు దేవాదుల పెద్ద పంపుల నుంచి పంపింగ్ నిలిచిపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన పైపులైన్లకు మరమ్మతు చేసి రెండు పంపులను నడిపించి నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్లను నింపి పంటలను కాపాడాలని నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులను కోరారు. రెండో మోటర్ ఆన్ చేయమంటే నడిచే ఒక్క మోటార్‌ను ఆపారని అన్నారు. యుద్ధప్రాతిపదికన పైపులైన్‌కు మరమ్మతు చేసి ముందుగా గండిరామారం రావాల్సిన రెండు పెద్ద పంపులు ఆన్ చేయాలని, లేకుంటే రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు.

## ఆ విషయం చర్చకు రాలేదు

- బనకచర్ల ప్రాజెక్టు కడతామనే ప్రతిపాదన రాలేదన్న తెలంగాణ ముఖ్యమంత్రి
- అలాంటప్పుడు ఆపాలనే చర్చ కూడా ఉండదని వ్యాఖ్య
- కేంద్రం కేవలం నిర్వాహక పాత్ర పోషించిందన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జులై16(సిద్దిపేట పవర్):**



కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరిబనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు.

గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాలపై 'కరువు' మేఘం

మొదటిపేజి తరువాయి

ఒక కారణంగా భావిస్తున్నారు.

ప్రతుతం రాజస్థాన్ పరిసరాల్లో వాయుగుండం కొనసాగుతోంది. మరోవైపు ఉత్తర ఝార్ఖండ్, దక్షిణ బిహార్ పరిసరాల్లో తీవ్ర అల్పపీడనం సైతం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బుధ, గురువారాల్లో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు అవకాశముందని వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రాబోయే మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధ, గురువారాల్లో తేమ, ఉక్కపోత వాతావరణం కొనసాగే అవకాశముందని తెలిపింది. ప్రస్తుతం వర్షాల కోసం రైతాంగం వేయి కళ్లతో ఎదురుచూస్తోంది. కొన్నిచోట్ల వర్షాలు లేక పత్తి చెట్లు ఎండిపోతున్నాయి. మరోవైపు వరి నాటు వేసేందుకు వర్షం రైతులు చూస్తున్నారు.



## ఆదాయం ఉన్న చోటే విలువల సవరణ

మొదటిపేజి తరువాయి


వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

ఆదాయం పెరగాల్సి ఉండటంతో..: గత ఏడాదిలోనే భూముల విలువల సవరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి ప్రతిపాదనలు తెప్పించింది. క్షేత్రస్థాయి కమిటీల మదింపు మేరకు వచ్చిన ఈ ప్రతిపాదనలపై థర్డ్ పార్టీ చేత కూడా పరిశీలన చేయించింది. అనంతరం థర్డ్‌పార్టీ కూడా ప్రభుత్వానికి అప్పట్లోనే నివేదిక ఇచ్చింది. కానీ రాష్ట్రంలో రియల్ బూమ్ సరిగా లేని నేపథ్యంలో భూముల విలువలు సవరిస్తే ఆ రంగం మరింత దెబ్బతింటుందేమోననే ఆలోచనతో సవరణ ప్రతిపాదనను పక్కన పెట్టింది.

అయితే గత నెలలో మళ్లీ ఈ ఫైలును ప్రభుత్వం కదిలించింది. రాష్ట్ర ఖజానాకు ఆదాయం ఖచ్చితంగా పెరగాల్సి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో భూముల విలువల సవరణ అనివార్యమని ప్రభుత్వ పెద్దలు నిర్ణయించినట్టు సమాచారం. ఈ క్రమంలో థర్డ్ పార్టీ నివేదికలను మళ్లీ క్షేత్రస్థాయికి పంపిన ప్రభుత్వం.. ఆదాయం ఎక్కువగా వచ్చే 38 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి ప్రతిపాదనలు కోరింది.

**హైదరాబాద్, రంగారెడ్డి నుంచే ఎక్కువ ఆదాయం**

ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల పరిధిలోనే రిజిస్ట్రేషన్ల ఆదాయం ఎక్కువగా వస్తుంటుంది. మొత్తం ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 60-70 శాతం ఆదాయం ఇక్కడి నుంచే వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రంగారెడ్డి (ఆర్వో), గండిపేట, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, బంజారాహిల్స్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఉప్పల్, మేడ్చల్, కూకట్‌పల్లి, వరంగల్, మహేశ్వరం, బాలానగర్, మల్కాజిగిరి,



ఎల్బీనగర్, ఎస్సార్‌నగర్, చంపాపేట, ఆజంపుర. నారపల్లి, సరూర్‌నగర్, వనస్థలిపురం, చిక్కడపల్లి, కాప్రా, వల్లభనగర్, కీసర, శంకర్‌పల్లి, ఇబ్రహీంపట్నం, చేవెళ్ల సహా 38 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి ప్రతిపాదనలు అడిగినట్టు సమాచారం.

**త్వరలోనే మంత్రి పొంగులేటి సమీక్ష**

రాష్ట్రంలోని భూముల ప్రభుత్వ విలువల సవరణ విషయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఎక్కడెక్కడ, ఏమేరకు విలువలు పెంచాలనే అంశంపై ఇప్పటికే పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. థర్డ్‌పార్టీ నివేదికను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. అటు స్టాంపుల శాఖ, ఇటు థర్డ్‌పార్టీ నివేదికను మదింపు చేసిన మంత్రి.. తాజా ప్రతిపాదనల కోసం ప్రత్యేక ఫార్మాట్‌ను పంపినట్టు తెలుస్తోంది.

ఈ ప్రతిపాదనలు పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి అందగానే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం భూముల విలువల సవరణ ఫైలును సీఎం ఆమోదానికి పంపుతారని, ముఖ్యమంత్రి ఆమోదం లభించగానే సవరించిన భూముల విలువలు అమల్లోకి వస్తాయని రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు చెబుతున్నాయి.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్‌మాల్.. నలుగురి అరెస్టు

**హైదరాబాద్ జులై16(సిద్దిపేట పవర్):**

తెలంగాణ సీఎంఆర్ఎఫ్(సీఎం రిలీఫ్ ఫండ్)చెక్కుల గోల్‌మాల్ వ్యవహారంలో జూబ్లీహిల్స్ పోలీసులు తాజాగా నలుగురిని అరెస్టు చేశారు. జోగుల నరేష్(మెట్టుగూడ), వెంకటేశ్(వనస్థలిపురం), వంశీ(ఖమ్మం), ఓంకార్(పెద్దపల్లి)ను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత ఎవరూ సంప్రదించని 19 చెక్కుల సొమ్మును వీరు కాజేశారు. ఫోర్జరీ పత్రాలతో వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. నిందితుల్లో ఒకరైన జోగుల నరేశ్ మాజీ మంత్రి పేషీలో పనిచేసినట్లు తెలుస్తోంది.





# భారతదేశమంటేనే మతసామరస్యం

**గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** భారతదేశంలో విభిన్న మతాలు విభిన కులాల కలయి కాయే మన దేశం ఈ దేశంలో మతసామరస్యం ఒక గొప్ప శక్తి దీనికి నిదర్శనమే గజ్వేల్ మండలం అక్కారం గ్రామం లో జరుగుతున్న కొత్త పీర్ల పండుగా ఆదర్శం నిలుస్తుందని పేర్కొన్నారు. హిందువులు ముస్లింలు కలిసి ఈ పండగను ఘనంగా ప్రతియత నిర్వహించడం ఆనవాయితీ ఐక్యత ఎల్లవేళలా కొనసాగుతుంది కానీ కొన్ని దృష్టి వ్యవస్థలు రాజకీయ నాయకులు తమ మనుగడ కోసం మత చిచ్చు కుల చిచ్చు పెట్టి పబ్బం గడుపుతున్నారు వారికి రాబోయే కాలంలో తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి కోండ పోచ్చమ్మ డైరెక్టర్ ధర్మారం రాజు, డిసిసిబి డైరెక్టర్ లక్ష్మారెడ్డి, నక్క రాములు, గుంటూకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, నర్సింలు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై కి స్వాగతం పలికిన రాజు నర్సింలు

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై జే,కృష్ణారెడ్డి నీ బుధవారం మండల పరిధిలోనీ ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్, కొరివి కృష్ణ స్వామి జిల్లా అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, ఆధ్వర్యంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు ముదిరాజ్ తో కలిసి స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ రాజు, మండల ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ముదిరాజ్ సంఘం తరపున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని అన్నారు. మండలం లో అత్యధిక జనాభా కలిగినటువంటి ముదిరాజులు అని చెప్పారు.అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ జే, కృష్ణారెడ్డి మాట్లాడుతూ చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు,మండల ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ముదిరాజ్ సంఘం నాయకులు దాసు, పరమేశ్వర్,శ్రీశైలం రాజు నరేష్, గజం కనకయ్య,పొన్నాల రాములు,నర్సింలు, గజాం రాజు,మధు, పెట్టయ్య,మడమైన కనకయ్య, మడమైన రాజు,మాడమైన బుజ్జయ్య,చేర్యాల మల్లేశం, మడమైన శ్రీను,పిట్టల రమేష్, పిట్టల రాములు,మండల సత్తయ్య,స్వామి,పొన్నాల రాజు,ముదిరాజ్ సంఘం పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.




# నానో యూరియా, డి. ఏ. పి వాడకంపై రైతులకు అవగాహన

**మండల వ్యవసాయం అధికారి ఎం. ఓ వసంత రావు**

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** జగదేవపూర్ గుళికల రూపంలో ఉండే యూరియా, డి ఏ పి ల కంటే నానో టెక్నాలజీ తో తయారైన ద్రవ రూప ఎరువులతో రైతులకు మేలు జరుగుతుందని జగదేవపూర్ మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు. అన్నారు. జగదేవపూర్ అలీ రాజ్ పేట గ్రామల రైతులకు నానో యూరియా, డి ఏ పి వల్ల కలిగే ప్రయోజనాలపై ఇఫ్కో కంపెనీ ప్రతినిధులతో కలిసి బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎక్కువ ఎరువులు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందని అపోహతో రైతులు మోతాదుకు మించి ఎరువులను వాడుతూ అధికంగా పెట్టుబడి పెడుతూ పెట్టుబడి భారం పెంచుకుంటున్నారన్నారు. అలాకాకుండా నానో టెక్నాలజీతో తయారుచేసిన ద్రవరూప యూరియా, డి ఏ పి లను వాడడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చు అని అన్నారు. డి.ఎ.పి ని మోతాదుకు మించి వేయడం వల్ల మొక్క తీసుకోక పోగా మిగిలిన ఎరువు భూమిలో పేరుకుపోయి నేలల్లో ఆమ్లత్వం పెరగటం వల్ల పంట దిగుబడి పై ప్రభావం పడుతుందన్నారు. నానో ఎరువులను పంటలపై పిచికారి చేసుకోవడం వల్ల వివిధ దశల్లో అవసరమైన పోషకాలను నేరుగా ఆకుల ద్వారా అందించి అధిక దిగులు పొందవచ్చు అని సూచించారు. యూరియా అతిగా వాడటం వల్ల నేల నిస్సారంగా మారడంతో పాటు మొక్కకు కావలసిన పోషకాలు సమతుల్యత దెబ్బతింటుంది అన్నారు. యూరియా అధిక వాడకంతో మొక్కల్లో శాఖీయ ఉత్పత్తి పెరిగి చీడపీడల అధికంగా ఆశించి పంటలను నష్టపరుస్తాయని అన్నారు. సమావేశం ముగిసిన తర్వాత నానో యూరియాను ప్రత్తిలో స్ప్రే చేసి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇఫ్కో కంపెనీ ప్రతినిధి ఈశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్, సాయి ప్రసన్న, ఎరువుల డీలర్లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాగుల మరియు ఆసరా పెన్షన్ దారుల హక్కులకై జిల్లా సదస్సుకు బయలుదేరిన వి హెచ్ పి ఎస్ నేతలు

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చేదా హామీలను నిలబెట్టుకోవాలి
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు



**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** దివ్యాగుల మరియు ఆసరా పెన్షన్ దారుల హక్కులకై ఈరోజు సిద్ధిపేట జిల్లా సదస్సుకు బయలుదేరిన జగదేవపూర్ ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్ నేతలు మరియు దివ్యంగులు వృద్దులు వితంతువులు. జగదేవపూర్ లో జెండా ఊపి బస్సును ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు ఈరోజు సిద్ధిపేట్ జిల్లా కేంద్రం లో జరుగుతున్నా దివ్యాంగుల చేయూత ఫించన్ దారుల జిల్లా సన్నాక సదస్సు కు ముఖ్యఅతిథిగా దివ్యాంగుల ఆత్మబంధువుడు విహెచ్పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా గాని దివ్యాంగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం 4016 పెన్షన్ ను 6016 వరకు, వృద్ధులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు 2016 నుండి 4016 వరకు పెన్షన్ పెంచుతామని చెప్పి ఇంతవరకు పెంచకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. ఎన్నో దివ్యాంగుల కుటుంబాలు ఆసరా పెన్షన్ పైన బతుకుతున్నారని తెలిపారు. నేడు సకాలంలో పెన్షన్ పడక ఎంతో ఇబ్బంది పడుతూ వచ్చిన పెన్షన్ కూడా వారి హాస్పిటల్ ఖర్చులకు కూడా సరిపోవటం లేదని చెప్పారు. కొంతమంది దివ్యాంగులు ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉంటూ కాలం గడుపుతున్నారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి దివ్యాంగుల బాధలు కనిపించడం లేదా ? దివ్యాంగులు అంటే ఇంత చిన్న చూపా ? దివ్యాంగులు అంటే వివక్షత ఎందుకో తెలియడం లేదని అన్నారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం లేదు. దివ్యాంగులు మహిళల కంటే అధ్మానమా లేక దివ్యాంగుల్లాగా కనపడడం లేదా అని మండిపడ్డారు. దివ్యాంగులకు అంత్యోదయ కార్డ్స్ మంజూరు చేయడం లేదు. దివ్యాంగులకు కూడా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఇలా చెప్పుకుంటూ పోతే వారి బాధలు ఎన్నో ఉన్నాయి. ఆగస్టు 13న చేపట్టబోయే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి జగదేవపూర్ మండలం నుండి దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, బీడీ కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్లపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు అభి నర్సింలు సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్,మండల ప్రచార కార్యదర్శి లింగారి కరుణాకర్ చాట్లపల్లి గ్రామ అధ్యక్షులు సైదిగారి కిరణ్,వికలాంగుల హక్కుల పోరాట సంఘం నాయకులు గుంద్రు ఉప్పలయ్య, దండు రవీందర్ గుంద్రు స్వామి జగదేవపూర్ మండలం నుండి 70 మంది వికలాంగులు వృద్ధులు వితంతువులు మంది తదితరులు పాల్గొన్నారు .



# దుబ్బాక గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ని సన్మానించిన బి ఆర్ ఎస్ జిల్లా కార్యదర్శి ర్యాకం శ్రీరాములు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 16 ప్రతినిధి**

స్వచ్ఛ భారత్ అభియాన్ 2015 పథకం కింద జాతీయ ఆరోగ్యం మిషన్ నాణ్యత విభాగం వారు 202425 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రకటించిన నాణ్యత సూచిలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో గల సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి దుబ్బాక ఉత్తమ పెండ్లి ఏరియా ఆసుపత్రిగా తెలంగాణ రాష్ట్రం నుండి ఐదు లక్షల నగదు పురస్కారానికి ఎంపికైంది అలాగే కాయకల్ప విభాగంలో 90 నుండి 100 మార్కులు పొందిన రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలిచిన ఒక లక్ష రూపాయల నగదు పురస్కారానికి ఎంపికైనందున డాక్టర్ యువరాజ్ సింగ్ సన్మానించడం జరిగింది గడిచిన సంవత్సరంలో దుబ్బాక ప్రభుత్వం సాధించిన విజయాలు జనవరి 25 నుండి మే 2025 వరకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ EHMIS ఆన్లైన్ ఓపి రిజిస్ట్రేషన్ సేవలను రాష్ట్రంలో మొదటి స్థానం నిలిచింది డయాలసిస్ విభాగంలో 2024 నాల్గవ క్వర్టర్ కి సంబంధించి రాష్ట్రంలో ఉత్తమ డయాలసిస్ సెంటర్ గా దుబ్బాక ఎంపికైనది ఆరోగ్యశ్రీ విభాగంలో అత్యధిక సర్జరీలను చేసిన ఏరియా ఆస్పత్రిగా రాష్ట్రంలో మొదటి స్థానం నిలిచింది ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి బీ ఆర్ ఎస్ మండల నాయకులు మద్దెల చంద్రం ఆకారం మాజీ సర్పంచ్ దప్పు రాజనర్స్ భూమేష్ ఆరోగ్య మిత్రులు కమటం శ్రీహరి గాజుల నవీన్ మహిపాల్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామం నుండి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన నాయకులు

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఎంపీ కార్యాలయంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వే్మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతిలో మీదుగా గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామం నుండి మల్లం సుమతి గారు మరియు మాజి ఎంపిటిసి సత్త గౌడ్ గ్రామ వార్డు మెంబెర్స్ సిలివేరి రాజయ్య చాకలి మల్లేశం గారితో పాటు దాదాపు 100మంది వివిధ పార్టీల వారు భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏల్లు రాంరెడ్డి మెదక్ పార్లమెంటు కో కన్వీనర్ నలగామ శ్రీనివాస్ ఏరుపుల వెంకటరమణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య మాజీ జడ్పిటిసి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేశం మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు ఉమా బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షులు మనోహర్ యాదవ్ వివిధ మండల ల అధ్యక్షులు జగదేవ్పుర్ మాజి సర్పంచ్ బుద్ధ సత్యంమండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్ మండల ప్రధానకార్యదర్శి లు ఇప్ప స్వామి,బారు అరవింద్ రాష్ట్ర జిల్లా మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నర్మెటలో మెగా ఉచిత హెల్త్ క్యాంప్

**నంగునూరు,జులై 16 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలం లోని నర్మెట్ట గ్రామంలో వర్షాకాలం సీజనల్ వ్యాధుల దృశ్యమాజీ ఎంపిటిసి బాబు ఆధ్వర్యంలో ఆర్విఎం హాస్పిటల్ వారిచే ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్విఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్స్ 211 మంది పేషెంట్లకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది.అవసరమైన వారికి గుండె పరీక్షలు ఉచితంగా ఈసీజీ తీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్లు, మంచినీళ్ల లక్ష్మణ్, సంతోష్ కుమార్,కనకయ్య ,హాస్పిటల్స్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జాప్యం

**నంగునూరులో బీఆర్ఎస్ నిరసన**

**నంగునూరు జూలై 16 (సిద్దిపేట పవర్)**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు నంగునూరులోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే కోటాలో ఇవ్వాల్సిన ప్రొసీడింగ్స్ కాపీలు సైతం అధికారులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కోటలో మంజూరు ఆయన లబ్ధిదారులకు గ్రామాల్లో ఉండే స్థానిక బిఆర్ఎస్ నాయకులకు సమాచారం ఇవ్వకుండా ప్రొసీడింగ్ పత్రాలను కాంగ్రెస్ నాయకులే ఇష్టానుసారంగా అందజేస్తున్నారని గట్లమల్యాల,రాంపూర్,తిమ్మయపల్లి గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు మండిపడ్డారు.నంగునూరు మండలంలో ఆయా గ్రామాలో అధికారులు కావాలనే జాప్యం చేస్తున్నారని, దీని వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, మంజూరు పత్రాల జారీలో పారదర్శకత పాటించాలని కోరారు. ఎమ్మెల్యే కోటాలో మంజూరైన లబ్ధిదారులకు వెంటనే మంజూరు పత్రాలు అందించాలని,స్థానిక గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని, నంగునూరు ఎంపిడిఓ కార్యాలయంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వినపత్రం అందజేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందేలా చూడాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# వికలాంగులకు పెన్షన్ పెంచడంలో కాంగ్రెస్ విఫలం

- ప్రతిపక్షాలు పెండింగ్ లో ఉన్న పెన్షన్ పై ఎందుకు స్పందించడం లేదు..
- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ
- సిద్దిపేట లో దివ్యాంగులసన్నాహాక సమావేశం

**సిద్దిపేటజూలై16**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 13 లోపు వికలాంగులకు పింఛన్లు పెంచాలని లేదంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయడానికి తేల్చుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధినేత, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సవాల్ విసిరారు.సిద్దిపేట పట్టణంలోని మెట్రో గార్డెన్ లో నిర్వహించిన దివ్యాంగుల సన్నాహక సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందనీ మండిపడ్డారు. 19నెలలు గడిచిన రేవంత్ రెడ్డి పెంచుతామన్న పెన్షన్ పెంచలేదు. ప్రతినెల వేయి కోట్ల రూపాయలు నష్టపోయారన్నారు. పెన్షన్ పొందేది నూటికి 99శాతం పేదలేనని అన్నారు. రుణమాపి పై ప్రశ్నించే ప్రతిపక్షాలు పెండింగ్ పెన్షన్ గురించి ఎందుకు ప్రశ్నించడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ లో అన్ని పార్టీలు ఉండగా ఒక జాతి





పార్టీ అయిన ఎమ్మార్పీఎస్ ఏంఆర్పిఎస్ ఎందుకు కొట్లడాలన్నారు. రైతులకు రైతు భరోసా పేరిట డబ్బులు వేస్తున్న ప్రభుత్వం కౌలు రైతులకు ఎందుకు వేయడం లేదని నిలదీశారు. ఆరోగ్య శ్రీ కార్డ్ పేరిట ఏంఆర్పిఎస్ 10లక్షల రూపాయలు పేదలకు అందించిందన్నారు. నా పోరాటం వల్లనే ఆరోగ్య శ్రీ పథకం వచ్చింది. 2004లో కాంగ్రెస్ మేనిఫెస్టులో 200రూపాయలు పెన్షన్ పెట్టింది. 2007లో హక్కుల పోరాట సమితి ఏర్పాటు చేసి అప్పటి నుండి వికలాంగుల తో అనుబంధం ఏర్పడిందనీ చెప్పారు.ఆంధ్రాలో చంద్రబాబు హామీ మేరకు పెన్షన్ పెంచి ఇస్తే తెలంగాణలో రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచి ఎందుకు ఇవ్వడం లేదు చెప్పాలనీ ప్రశ్నించారు. వృద్ధులకు వెయ్యి రూపాయల పెన్షన్ పెరగాలని 10 లక్షల మందితో హైదారాబాద్ లో సభ ఏర్పాటు చేశాం. పదేండ్ల లో రూపాయి పెరగని పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచేలా చేసింది ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే. ఆకలి కేకలు పోరాటం ఫలితమే 6కిలోల రేషన్ బియ్యం పంపిణీ అన్నారు. ఆగస్ట్ 13న వరకు పింఛన్ పెంచాలి లేదా రేవంత్ రెడ్డి రాజీనామా చేయడమా తేల్చుకోవాలని సవాల్ విసిరారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ, బీఆర్ఎస్ సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గ్ రాజనర్సు, పాల సాయి రాం,వికలాంగులు హక్కుల పోరాట సమితి నాయకులు దండు శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లిగారి యాదగిరి,చిట్టెల సంపత్,బొంగోని శ్రీశైలం,జింక యాదగిరి,పిడిశెట్టినారాయణ,అసర్ల రమేష్,సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్, ఎఎస్పీ కోఇంచార్జి,పెర్కపర్శరాములు జిల్లా అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ జిల్లాఅధ్యక్షులుముక్కపల్లిరాజు,సుంచు రమేష్,మల్లేశం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన చక్రధర్ గౌడ్



**నంగునూరు మండలం జూలై 16 స్ఫూర్తి న్యూస్**

నంగునూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాదమల్లు తల్లీ నెలక్రితం మరణించారు విషయం తెలుసుకున్న సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఘాదగోని చక్రధర్ 5000/ ఆర్థిక సహాయాన్ని* కుటుంబ సభ్యులకు అందించి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది అలాగే అదే గ్రామానికి చెందిన గుండెల్లి వజ్రవ్వ బ్రెయిన్ డెడ్ అయి హాస్పిటల్ లో చికిత్స పొందుతు మృతి చెందడం జరిగింది* ఇట్టి విషయన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఘాదగోని చక్రధర్ గౌడ్ గారి* దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించి నంగునూర్ మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ ద్వారా 5000/ఆర్థిక సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు ఫోన్లో వారితో మాట్లాడారు అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు





## దీకొండ మైసమ్మ బోనాల మహోత్సవానికి రండీ..

**సిద్దిపేట పవర్** సిద్దిపేట దీకొండ మైసమ్మ దేవాలయ బోనాల మహోత్సవంకు హాజరు కావాలని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు, కేఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు లను బుధవారం దేవాలయ కమిటి హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ నేల దీకొండ మైసమ్మ దేవాలయంలో ఈ నేల 18, 19, 20 తేదీలలో బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవానికి హాజరై అమ్మవారి కృప కటక్షాలు కలగాలని ఆకాంచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బోందుగుల శ్రీనివాస్ రెడ్డి, పాశీకంటి శ్రీనివాస్, కూర బాల్ రెడ్డి, మదూరి శ్రీరామ్, జక్కుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు సంజీవి లాంటిది

**పూజల హరికృష్ణ .**

**సిద్దిపేట పవర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి (సిఎంఆర్ఎఫ్) సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను లబ్ధి దారులకి *సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ లబ్ధిదారులకు అందజేశారు. సిద్దిపేట నియోజక వర్గానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు... ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు . వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు ఇమామ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు కలీముద్దీన్,బొమ్మల యాదగిరి,కాన్సిలర్స్ పయ్యావుల ఎల్లం యాదవ్,అలకుంట మహేందర్,సీనియర్ నాయకులు మార్క సతీష్,దాస అంజన్న,పూజల గోపిక్రిష్ణ,వాహిద్ ఖాన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాహబ్,గాయశుద్దీన్,నియోజిక వర్గ మండల పార్టీ అధ్యక్షులు తప్పట శంకర్,బిక్షపతి,మీసం మహేందర్,రాములు,అంజిరెడ్డి జిల్లా అధ్యక్షులు అజమాత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్,కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,టౌన్ మహిళా అధ్యక్షులు మార్క పద్మ, కిసాన్ సెల్ నాయకులు, మహిపాల్ రెడ్డి,జనార్దన్ రెడ్డి బండి శివకుమార్,రమేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు, వంశీ,సాయి ప్రతాప్,రాకేష్,చోట అజమాత్ రజని సన, తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేట జిల్లా ప్రజలు అందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,
- జిల్లాలోని ప్రజలకు యువకులకు పోలీసుల విజ్ఞప్తి

**సిద్దిపేట పవర్:**

కొంతమంది గుర్తు తెలియని సైబర్ నేరగాళ్లు: మెడికల్ షాపులు, వైన్ షాపులు, పెట్రోల్ బంకులు, మరియు CSC eసేవ కేంద్రాలు, హోటల్స్ లేదా వివిధ షాపుల వద్దకు వచ్చి డబ్బులు అర్జెంట్ గా అవసరం ఉన్నాయని లేనిపోని కట్టు కథలు చెప్పి, వారికి కమిషన్ ఆశ చూపెట్టి వారు సైబర్ నేరాల ద్వారా ఆర్జించినట్టు వంటి సొమ్మును షాపు వారి యొక్క బ్యాంకు అకౌంట్ లలోకి ఆన్లైన్ మాధ్యమం అయిన UPI పేమెంట్స్ వంటి Googlepay, Phonepe లేదా డైరెక్ట్ గా వారి బ్యాంకు ఖాతాలలోకి ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపించి బదులుగా వారి వద్ద నుండి డబ్బులు నగదు (నెట్ కాష్) రూపంలో తీసుకుంటున్నారు, ఇవి సైబర్ నేరాల ద్వారా వచ్చిన సొమ్ము కాబట్టి షాపుల వారి బ్యాంకు అకౌంట్స్ బ్లాక్ అయి సైబర్ నేరాల బారిన పడుతున్నారు, మరియు వారి బ్యాంకు అకౌంట్ లు కూడా ఫ్రీజ్ అవుతున్నాయి. ఈ విధంగా సైబర్ నేరగాళ్లు మీ అకౌంట్ లోకి పెద్ద మొత్తంలో డబ్బులు ఆన్లైన్ ద్వారా ట్రాన్స్ఫర్ చేయడం మరియు మీ వద్ద నుండి అట్టి డబ్బు ని నగదు రూపంలో విత్ డ్రా చేసుకోవడం జరుగుతుంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రజలు, యువకులు, ఎవరు కూడా యిలా తెలియని వ్యక్తుల వచ్చి డబ్బులు ఆన్లైన్ ద్వారా UPI పేమెంట్స్ చేస్తాం బదులుగా డబ్బులు నగదు (నెట్ కాష్) రూపంలో కావాలని అడిగి మిమ్మల్ని నమ్మించే ప్రయత్నం చేసే వారిపై అప్రమత్తంగా ఉండాలి, అలాంటి వ్యక్తులు గ్రామాలలో కానీ పట్టణాలలో కానీ మీ దగ్గరికి వచ్చి డబ్బులు అడిగితే వెంటనే డయల్ 100 కాల్ చేసి తెలుపాలని లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఒక ప్రకటనలో తెలిపారు.



## సిద్దిపేట పవర్ న్యూస్ రిపోర్టర్ వాళ్ళ మనుమరాలు ఆశ తేజ అన్వికజన్మదిన శుభాకాంక్షలు

**సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 16 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్. సిద్దిపేట పవర్ న్యూస్ రిపోర్టర్ వాళ్ళ మనమరాలు తేజ అన్విక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట పవర్ న్యూస్ రిపోర్టర్ రాజు. కూతుర్లు శివాని. నిహారిక. వర్షిత్.అమ్మా నాన్న రాజు .భవాని. తాత ఆశ స్వామి. సత్తవ్వ. బంధుమిత్రులు బర్త్డేలు కేకు కట్ చేసి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు.




## అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

- శిక్షణ పూర్తి కాగానే ప్రభుత్వంలో లేక ప్రైవేట్ లో ఉద్యోగాలు చేసుకోవచ్చు
- ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దు ముందు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది
- సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి
- టూ టౌన్ ఎస్ఐ రాజేశం

శ్రీనివాస ప్యారా మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ఇవిటీజింగ్/పోక్సో/షీ టీమ్స్/యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్ద పీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ స్వాతి, మరియు ఫ్యాకల్టీ, గజ్వేల్ షీటీమ్ బృందం కిషన్ ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుళ్లు మమత, రజని, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న సాగర్ నుండి కొండపోచమ్మ సాగర్ లోకి వెంటనే పంట పోలలోకి సాగు నీరు అందించాలి



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:**

గజ్వేల్ మండలంలోని కొడకండ్ల కెనాల్ వద్ద మల్లన్న సాగర్ నుండి కొండపోచమ్మ సాగర్లోకి, కూడవెల్లి వాగులోకి , హల్దీ వాగులోకి, సంగారెడ్డి రామాయంపేట కామారెడ్డి కెనాల్ లోకి , జగదేపూర్ కెనాల్ లోకి వెంటనే రైతుల పంటలకు సాగు నీరును విడుదల చేయాలని రైతులు మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతోకలిసి పెద్ద ఎత్తున నిరసన తెలిపి ఆందోళన కార్యక్రమం చేపట్టిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కెసిఆర్ ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాలేశ్వరం కొండ పోచమ్మ మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండుటెండల్లో సైతం లక్షల ఎకరాకులకు సాగునీరు గతంలోని కెసిఆర్ ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు.గతంలోని కేసీఆర్ ప్రభుత్వం వర్షాలు పడకున్న కరువు వచ్చిన సరే రైతులు దుక్కులు దున్నుకోవాలని రైతులు మొగులకు ముఖం పెట్టి చూడాల్సిన అవసరం లేకుండా, వర్షాల కోసం ఎదురు చూడకుండా రైతుల పొలాలు ఎండిపోకుండా రైతులు వరి నారులు వేసుకోవాలని అప్పటి కెసిఆర్ ప్రభుత్వం రైతులకు భరోసా ఇచ్చిందన్నారు రైతులు వరి నార్లు వేసుకున్న వెంటనే రైతులకు మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ నుండి సకాలంలో రైతులకు సాగునీరు అందించి రైతుల పొలాలను ఎండిపోకుండా కాపాడిన నాయకుడు కేసీఆర్ అన్నారు. మల్లన్న సాగర్ నుండి కొండపోచమ్మ సాగర్ నుండి సిద్దిపేట జిల్లా మెదక్ జిల్లా సంగారెడ్డి జిల్లా కరీంనగర్ జిల్లా ఖమ్మం జిల్లా నల్లగొండ జిల్లా నిజాంబాద్ జిల్లాల రైతులకు మండుటెండల్లో సైతం సాగునీరు అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు అంతేకాకుండా కోటి జనాభా కలిగిన హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుండి త్రాగునీరు అందించిన ఘనత కేసిఆర్ అన్నారు. అంతేకాకుండా ఇండస్ట్రియల్ కి కూడా ఈ రెండు ప్రాజెక్టుల నుండి గోదావరి జలాలను అందించిన కేసీఆర్ ది అన్నారు. కానీ నేడు రైతులు నార్లు పోసుకొని, వర్షాల కోసం చూస్తూ, వర్షాలు లేక రైతులు అల్లాడుతున్న పొలాలు ఎండిపోవడానికి సిద్ధంగా ఉన్న ఆకాశంలోని మొగులు వైపు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు రైతులు మోగులకు ముఖం పెట్టి వర్షాల కోసం చూడాల్సిన పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తీసుకురావడం దారుణం అన్నారు.గోదావరి పరవళ్ళు దుముకుతున్న లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో వృధాగా పోతున్న కన్నెపల్లి దగ్గర ఉన్న పంపులను ఓపెన్ చేయకుండా మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నింపకుండా రైతుల ,జీవితాలతో చెలగాటమాడుతూ రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతుల పంట పొలాలు ఎండిపోతున్న కెసిఆర్ గారి పై కక్షతో టిఆర్ఎస్ పార్టీపై కక్షతో రైతుల నోట్లో మట్టి కొడుతూ రైతులను ఆగం చేస్తూ సాగునీరును అందించకపోవడం, రైతుల పొలాలు ఎండిపోతా ఉంటే రైతులను మానసిక క్షోభ కు గురి చేస్తూరైతుల యొక్క నడ్డిని విరుస్తున్నది.

## బాసరల లో తీ బుల్ ఐటీసీటు సాధించినకరికే. అనుష్క

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 16 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన కరికె అనుష్కబాసరలో త్రిబుల ఐటి సీటు సాధించిన కరికె. అనుష్క దుబ్బాక మండలం లచ్చ పేట మోడల్ స్కూల్ లో చదువుకుంటూ బాసరలు సీటు సాధించిన ఘనత కరికె. తను తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ తన చదువు ఖర్చులకు పని చేస్తున్న తల్లిదండ్రులు కరికె విజయ. రాములు మరెన్నో సీట్లు సాధించి మంచి విద్య బోధనలో గొప్ప మా గ్రామానికి త్రి ఐటీ సీటు సాధించిన మార్కులు 571 సాధించి బాసర లో సీటు సాధించిన ఘనత గ్రామానికి దక్కిందని గ్రామస్తులు మరియు



లచ్చ పేట మోడల్ స్కూల్ టీచర్లకు కృతజ్ఞతలు తెలిపారు